# 430.

"దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు;
ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2:11)

పల్లవి:ఉదయించె దివ్య రక్షకుడు ఘోరాంధకార లోకమున
మహిమ క్రీస్తు ఉదయించెను రక్షణ వెలుగునియ్యను - 2

1. ఘోరాంధకారమున దీపంబులేక- పలుమారు పడుచుండగా
దుఃఖ నిరాశ యాత్రికులంతా - దారితప్పియుండగా
మార్గదర్శియై నడిపించువారిన్ - ప్రభుపాద సన్నిధికి
దివ్యరక్షకుడు ప్రకాశ వెలుగు - ఉదయించె ఈ ధరలో ॥ఉద॥

2. చింతవిచారముతో నిండియున్న - లోకరోదనవిని
పాపంబునుండి నశించిపోగా - ఆత్మ విమోచకుడు
మానవాళికై మరణంబునొంది - నిత్య జీవము నివ్వన్
దివ్య రక్షకుడు ప్రకాశతార - ఉదయించె రక్షింపను ॥ఉద॥

3. పరలోక తండ్రి కరుణించి మనల - పంపెను క్రీస్తుప్రభున్
లోకంధులకు దృష్టి నివ్వ - అరుదెంచె క్రీస్తు ప్రభువు
చీకటినుండి దైవ వెలుగునకు - తెచ్చె క్రీస్తు ప్రభువు
సాతాను శృంఖలములను తెంప - ఉదయించె రక్షకుడు ॥ఉద॥